# శెనార్తి మీడియా

మన యాసే.. మన బలం

తెలుగు దినపత్రిక | సంపుటి :02 | సంచిక : 240 | శుక్రవారం 15 ఆగస్టు 2025 | పేజీలు: 08 | వెల రూ.5

PUBLISHED FROM : KARIMNAGAR : CIRCULATED TO : ADILABAD, WARANGAL, NIZAMABAD, HYDERABAD,KHAMAM, NALGONDA, MAHBUBNAGAR,MEDAK, RANGAREDDY

రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి

శెనార్తి మీడియా

ఆహ్వానం పలుకుతుంది

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేసేందుకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లలలో సంప్రదించగలరు.

PRESS

97051 46268 77805 51339 98491 98098



## పెద్దమ్మ గుడి కూల్చివేతపై విచారణ

**అమ్మవారి విగ్రహం భద్రపర్చండి**

**కూల్చివేత వివరాలు తెలపాలన్న హైకోర్టు**

3

## నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

**మైనర్ బాలికపై అత్యాచారం.. హత్య కేసులో ఉరిశిక్ష**

3





## పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

**డిగ్రీ పూర్తిచేయలేని వారికోసం అవకాశం**

**ఓపెన్ వర్సిటీతో తెలంగాణ పోలీస్ శాఖ ఒప్పందం**

3

## రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు



**ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం**

**ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం**

**ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా సాయుధదళాలు సిద్ధం**

**స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్**

**ద్రవ్యోల్బణం తగ్గుముఖం ..బలంగా ఆర్థిక వ్యవస్థ**

**స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము**

**న్యూఢిల్లీ,ఆగస్ట్14 :**

స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మిగతా 2వ పేజీలో..





## ఓటు చోరీ పదంతో ప్రజలను అవమానించొద్దు

**ఆధారాలు ఉంటే అఫిడవిట్ ద్వారా తెలియజేయాలి**

**రాహుల్ విమర్శలకు ఈసీ మరోమారు ఘాటు జవాబు**

2

# ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

- తొలగించిన 65 లక్షల పేర్లను ప్రచురించండి
- మరణించిన 22 లక్షల మంది వివరాలు వెల్లడించండి
- 19వ తేదీలోపు వివరాలు ఇవ్వండి.. 22 నాటికి మాకు ఇవ్వండి
- బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ
- ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశం

**శెనార్తి మీడియా, న్యూఢిల్లీ,ఆగస్ట్14 :**

ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ తగిలింది. బీహార్ ఓటర్ జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని, వారి పేర్లను తొలగించడానికి గల కారణాలను కూడా అప్‌లోడ్ చేయాలని సూచించింది. ప్రతి ఓటరు దానిని యాక్సెస్ చేయగలిగేలా ఈ జాబితాను ప్రచారం చేయాలని సూచించింది. అయితే.. ఆ 65 లక్షల మంది వివరాలను ఈ నెల 19లోపు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నెల 22 నాటికి సంబంధిత నివేదికను తమముందు ఉంచాలని సూచించింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ విచారించారు. జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మందిలో 22 లక్షల మంది మరణించారని ఎన్నికల సంఘం కోర్టుకు మిగతా 2వ పేజీలో..



## కాశ్మీర్ క్లౌడ్ బస్ట్‌లో 38 మంది మృత్యువాత

3

## రేణుకాస్వామి హత్య కేసులో దర్శన్ బెయిల్ రద్దు

2

## ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

**అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన**

**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ**

3

## మూసీ వంతెనల నిర్మాణంలో నిర్లక్ష్యం

*** కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్**

**హైదరాబాద్,ఆగస్ట్14 :**

మూసీ నదిపై బ్రిడ్జిల నిర్మాణంలో కాంగ్రెస్ నిర్లక్ష్యాన్ని, అలసత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ఎండగట్టారు. మూసీ నదిపై వంతెనల నిర్మాణం హైదరాబాద్ వాసుల చిరకాల కల అన్నారు. ఆ కలను నిజం చేయడానికి, బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 545 కోట్లు మంజూరు చేసి, యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించిందని కేటీఆర్ గుర్తు మిగతా 2వ పేజీలో..



**గిరిజన రైతులకు మద్దతుగా నిలిస్తే అరెస్టులా**

**సింగపూర్ తెలుగు సభలకు కెటిఆర్‌కు ఆహ్వానం**

3

## టూరిస్టుల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ దళం



- తొలిదశలో టూరిజం శాఖకు 80 మంది పోలీసుల కేటాయింపు
- పోలీస్ శాఖ, టూరిజంల మధ్య సమన్వయ సమావేశంలో డీజీపీ

2



## బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం

- వాయువ్య దిశగా పయనించే అవకాశం
- తీరం వెంబడి 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు
- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఆదేశాలు

**విశాఖపట్నం,ఆగస్ట్14 :**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోందని వాతావరణ శాఖ అధికారి వెల్లడిరచారు. శుక్రవారం ఇది మరింత బలపడి సుస్పష్ట అల్ప పీడనంగా మారే అవకాశం ఉందన్నారు. గురువారం విశాఖపట్నంలో విలేకర్లతో మాట్లాడుతూ.. పశ్చిమ మధ్య వాయువ్య బంగాళాఖాతంలో ఈ అల్ప పీడనం కొనసాగుతోందన్నారు. ఇది పశ్చిమ వాయువ్య దిశగా ఉత్తరాంధ్ర ఒడిశా వైపు కదిలే అవకాశం ఉందని తెలిపారు. రాగల వారం రోజుల పాటు రాష్ట్రంలో చెదురుమదురు వర్షాలు పడే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు ఒకటి రెండు చోట్ల పడవచ్చని చెప్పారు. ఈ నేపథ్యంలో సముద్ర తీరం వెంబడి మిగతా 2వ పేజీలో..

**వర్షాలపై అప్రమత్తంగా ఉండండి : మంత్రి పొంగులేటి**

3



## ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

**రాయబరేలిలో రాజీనామా చేసి పోటీ చేసే దమ్ముందా**

**అక్కడ దొంగ ఓట్లతోనే రాహుల్ గెలవగలిగాడు**

**అఖిలేశ్, డిరపుల్, డైమండ్ హార్బర్, వయనాడ్‌లపై అనుమానాలు**

**మీడియా సమావేశంలో రాహుల్‌పై మండిపడ్డ ఎంపీ రఘునందన్**

3

## యూపీలో మాఫియా ఆగడాలకు చెక్

**యోగి ప్రభుత్వంపై ఎస్పీ ఎమ్మెల్యే ప్రశంసలు**

**ఎమ్మెల్యే పూజాపాల్ వ్యాఖ్యలపై అఖిలేశ్ ఆగ్రహం**

**పార్టీ నుంచి బహిష్కరిస్తూ ఉత్తర్వులు జారీ**

2

## మూసీ వంతెనల నిర్మాణంలో నిర్లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

చేశారు. మూసీ నదిపై వంతెనల నిర్మాణం ద్వారా హైదరాబాద్ వాసుల రాకపోకలను సులభతరం చేయడానికి, బీఆర్ఎస్ ప్రభుత్వం జనవరి 2022లో రూ. 545 కోట్లతో 15 వంతెనల నిర్మాణానికి మంజూరు చేసింది. ఈ వంతెనల పొడవు సుమారు 150200 మీటర్లు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆ పనులన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయి. మూసీ నదిపై ఒక్క వంతెన కూడా ఇంకా పూర్తి కాలేదు. నిర్లక్ష్యం, అసమర్థత, చేతగానితనం.. ఇవన్నీ కాంగ్రెస్ పాలనకు నిదర్శనంగా మారాయి. ఇది పనికిమాలిన ప్రభుత్వం, పనికిమాలిన పాలన అని కేటీఆర్ విమర్శించారు.

## రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు

మొదటి పేజీ తరువాయి

మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాల వల్లే 78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్పందన ఇదని, దీనితో మన సాయుధ దళాలు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించా మని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు.ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్య్ర తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్య్ర తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం 2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోందని తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని తెలిపారు. దేశ స్వాతంత్యం□`ర కోసం మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుచేశారన్నారు. అదేవిధంగా.. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామికావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ

మొదటి పేజీ తరువాయి

తెలిపింది. 22 లక్షల మంది మరణించినట్లయితే, దానిని బూత్ స్థాయిలో ఎందుకు వెల్లడిరచలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాల ని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారికి సోషల్ మీడియా హ్యాండిల్ ఉంటే, అక్కడ కూడా నోటీసును ప్రదర్శించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ జాబితాలో పేరు ఉన్న వ్యక్తులు తమ పేరును ఎందుకు తొలగించకూడదో పేర్కొంటూ తమ ఆధారాలను జిరాక్స్ కాపీలతో సహా సమర్పించుకోవడానికి అవకాశాలు కల్పించాలని పేర్కొంది. ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను అన్ని పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్, పంచాయతీ కార్యాలయాల నోటీసుబోర్డుపై కూడా ప్రదర్శించాలని, తద్వారా ప్రజలు జాబితాను మాన్యువల్‌గా యాక్సెస్ చేసుకునే వీలుంటుందని తెలిపింది. బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో 65 లక్షల మంది పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అదేవిధంగా.. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారు ఆధార్ కార్డు సమర్పించవచ్చని తెలిపింది. బిహార్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టులో గురువారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వాదనలు వినిపిస్తూ.. ఓటర్ల జాబితా సవరణ వంటి నిర్ణయాలు తీసుకునేందుకు ఈసీకి అధికారాలు ఉన్నాయి. రాజకీయ వాతావరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో.. వివాదాస్పదం కాని నిర్ణయమంటూ ఏదీ లేదు. పార్టీల పోరు మధ్యలో చిక్కుకున్నాం. గెలిస్తే ఈవీఎంలు మంచివని, ఓడిపోతే చెడ్డవని ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు వెల్లడిరచలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని

భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు ఈసీ వెల్లడిరచింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది. ఈ క్రమంలోనే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఆగస్టు 19 నాటికి బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. తొలగింపునకు కారణాలు సహా ప్రచురించి.. జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని తెలిపింది.

## సిఎం తో అందెశ్రీ, సిప్లిగంజ్ భేటీ



**హైదరాబాద్,ఆగస్ట్14 :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ప్రముఖ కవి అందెశ్రీ, గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌లు వేర్వేరుగా కలిశారు. కేవలం మర్యాదపూర్వకంగానే కవి అందెశ్రీ,సింగర్ రాహుల్ సిప్లిగంజ్.□`లు కలిశారు. వీరికి శాలువా కప్పి సిఎం అభినందించారు. ఇటీవల రాహుల్‌కు ప్రభుత్వం కోటి రూపాయల నజరానా ప్రకటించింది. అలాగే అందెశ్రీ గీతం తెలంగాణ గీతంగా అలరారుతోంది.

# రేణుకాస్వామి హత్య కేసులో దర్శన్ బెయిల్ రద్దు

* సుప్రీం తీర్పుతో దర్శన్, పవిత్ర గౌడ్‌ల అరెస్ట్
* హైకోర్టు బెయిల్ తీర్పును కొట్టేసిన సుప్రీం
* ఇలాంటి కేసుల్లో బెయిల్ సరికాదన్న దర్మాసనం



**న్యూఢిల్లీ,ఆగస్ట్14 :**

రేణుకాస్వామి (33) హత్య కేసులో నిందితులైన నటుడు దర్శన్ నటి పవిత్రా గౌడ్‌కు సుప్రీంకోర్టులో గట్టి షాక్ తగిలింది. ఈ కేసులో నిందితుల బెయిల్ రద్దు చేస్తూ తీర్పు వెల్లడిరచింది. దీంతో అప్రమత్తమైన బెంగళూరు పోలీసులు తీర్పు వెలువడిన గంటల వ్యవధిలోనే వీరిద్దరినీ అరెస్టు చేశారు. తొలుత పవిత్రా గౌడను ఆమె ఇంట్లోనే కస్టడీలోకి తీసుకోగా.. ఆ తర్వాత దర్శన్‌ను అరెస్టు చేశారు. దర్శన్ బెంగళూరులోని సకెరెహళ్లిలోని తన భార్య ఇంటికి వెళ్లి మీడియా నుంచి తప్పించుకొనేందుకు ఎగ్జిట్ గేట్ ద్వారా లోపలికి ప్రవేశించాడని, తన భార్య, కొడుకును కలిసిన అనంతరం పోలీసులు అరెస్టు చేసినట్టు సమాచారం. చిత్రదుర్గ నివాసి రేణుకాస్వామి హత్య కేసులో నటి పవిత్ర గౌడ, ప్రముఖ నటుడు దర్శన్ ప్రధాన నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో గతేడాది డిసెంబర్‌లో కర్ణాటక హైకోర్టు వీరికి బెయిల్ మంజూరు చేయగా.. దీన్ని రద్దుచేయాలని కోరుతూ కర్ణాటక పోలీసులు గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన సర్వోన్నత న్యాయస్థానం తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. నిందితులను కస్టడీలోకి తీసుకొని త్వరగా విచారణ చేపట్టాలని సర్వోన్నత న్యాయస్థానం అధికారులను ఆదేశించింది. కర్ణాటకలో దర్శన్ అభిమాని రేణుకాస్వామి హత్య కేసు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. పవిత్రకు అసభ్య సందేశం పంపాడన్న కారణంతో అతడిని చిత్రహింసలకు గురిచేసి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో దర్శన్, ఆయన స్నేహితురాలు పవిత్రగౌడ సహా 15 మందిని అరెస్టు చేశారు. రేణుకాస్వామిపై అత్యంత పాశవికంగా దాడి చేసినట్టు విచారణలో తేలింది. అతడికి కరెంట్ షాక్ కూడా పెట్టినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. దర్శన్ తన అభిమాని రేణుకా స్వామి హత్య కేసులో జైలు పాలైన విషయం తెలిసిందే. కర్ణాటక హైకోర్టు ఉత్తర్వులో చాలా లోపాలు ఉన్నాయని పేర్కొంటూ జస్టిస్ జెబి పార్దివాలా, ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దానిని రద్దు చేసింది. 2024లో బెంగళూరులో అరెస్టు చేసినప్పుడు ఈ హత్య కేసులో నటుడు నిందితుడిగా ఉన్నాడు. పవిత్ర గౌడతో సహా చాలా మంది ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. బెయిల్ మంజూరు, బెయిల్ రద్దుతో సహా ప్రతి అంశాన్ని మేము పరిగణనలోకి తీసుకున్నాము. హైకోర్టు ఉత్తర్వులో తీవ్రమైన లోపభూయిష్టత ఉందని స్పష్టంగా తెలుస్తుంది□ ఇది యాంత్రిక ప్రక్రియను ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, హైకోర్టు విచారణకు ముందు దశలో మాత్రమే విచారణ నిర్వహించిందని బెంచ్ పేర్కొంది. దర్శన్‌ను నిర్దోషిగా విడుదల చేయడానికి సరైన కారణం లేదు. హైకోర్టు ఉత్తర్వు ఏకపక్షంగా కనిపిస్తోంది. సాక్షుల వాంగ్మూలాలను హైకోర్టు పరిశీలించింది, ఇది ట్రయల్ కోర్టు పని. ఇంత తీవ్రమైన కేసులో, సమస్యలపై పూర్తి దర్యాప్తు లేకుండా బెయిల్ మంజూరు చేయడం తప్పు, అన్యాయమని వెల్లడిరచింది. బలమైన ఆరోపణలు, ఫోరెన్సిక్ ఆధారాలు బెయిల్ రద్దుకు మద్దతు ఇస్తున్నాయి. పిటిషనర్ బెయిల్ రద్దు చేయబడిరదని ధర్మాసనం పేర్కొంది. దర్శన్, సహ నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు డిసెంబర్ 13, 2024న ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ కర్ణాటక ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలుపై ఈ తీర్పు వెలువడిరది. రేణుకా స్వామి హత్య కేసులో జూన్ 11, 2024న అరెస్టు అయ్యారు. ఆయన దాదాపు 7 నెలలు జైలులో ఉన్నారు. తరువాత, డిసెంబర్ 13, 2024న, కర్ణాటక హైకోర్టు ఆయనకు వైద్య కారణాలతో బెయిల్ మంజూరు చేసింది.

## బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం

మొదటి పేజీ తరువాయి

50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందన్నారు. దీంతో సముద్రంలో వేటకు వెళ్ల వద్దని మత్స్యకారులకు ఆయన సూచించారు. కళింగపట్నం, భీమునిపట్నం, విశాఖపట్నం, మచిలీపట్నం, గంగవరం, కాకినాడ ఓడరేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశామని వివరించారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజి వద్ద వరద నీరు పెరుగుతోంది. ప్రస్తుత ఇన్, ఔట్ ఎ□`లో 5,52,640 క్యూసెక్కులుగా ఉంది. మరి కాసేపట్లో 2వ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని సమాచారం. అయితే కృష్ణానదికి వరద పోటు ఎత్తడంతో.. ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఏ సమయంలోనైనా.. అత్యవసర సహాయం కోసం 112, 1070 నెంబర్లను సంప్రదించాలని కోరింది. ఇక కృష్ణానదిలో ప్రయాణించడం కానీ.. ఈతకు వెళ్ళడం.. చేపలు పట్టడం వంటి పనులు చేయవద్దని ప్రజలకు వివరించింది. ఈ మేరకు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో వెల్లడిరచారు.

## ఓట్ చోరీ పదంతో ప్రజలను అవమానించొద్దు

* ఆధారాలు ఉంటే అఫిడవిట్ ద్వారా తెలియజేయాలి
* రాహుల్ విమర్శలకు ఈసీ మరోమారు ఘాటు జవాబు

**న్యూఢిల్లీ,ఆగస్ట్14 :**

దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో 'ఓటు చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని తప్పుపట్టిన ఈసీ.. తప్పుడు కథనాలకు కారణమయ్యే 'అసభ్యకర పదాలు' ప్రచారం చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది. ఒక వ్యక్తిఒకే ఓటుకు సంబంధించిన నిబంధన తొలి ఎన్నికలు జరిగిన 195152 నాటి నుంచి అమల్లో ఉంది. ఏ ఎన్నికల్లోనైనా ఎవరైనా రెండుసార్లు ఓటు వేసినట్లు ఆధారాలు ఉంటే లిఖితపూర్వక అఫిడవిట్ ఎన్నికల సంఘానికి ఇవ్వండి. ఎటువంటి ఆధారాలు లేకుండా దేశంలోని ఓటర్లందర్నీ 'చోర్'గా పిలవడం సరికాదని ఎన్నికల సంఘం పేర్కొంది. ఇటువంటి చెడు పదబంధాలు ప్రచారం చేయడం కోట్లాది మంది ఓటర్లు, లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిపై దాడిగా ఇసి అభివర్ణించింది. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్లు చోరీకి గురయ్యాయని ఇటీవల ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ పరిధిలో ఉన్న ఈ అసెంబ్లీ స్థానంలో ఓడిపోవడం వల్లే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి అక్కడ ఓటమి పాలయ్యారని అన్నారు. వీటిపై స్పందించిన ఎన్నికల సంఘం.. ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని కోరిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఓటరు జాబితాల్లో




తప్పిదాలకు సంబంధించి వివిధ అంశాలను లేవనెత్తుతూ ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ నేత విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. రాహుల్ ఆరోపణలను బిజెపి కూడా ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. తాజాగా సోనియా పౌరసత్వానికి ముందే ఓటరు జాబితాలో పేరు చోటు చేసుకోవడాన్ని బిజెపి బయటపెట్టింది. ఓటమి పాలైన ప్రతిపక్షం నిరాశ నిస్పృహాలతో చేసే విమర్శలుగా బిజెపి ఈ ఆరోపణలను కొట్టిపారేసింది. ప్రజల తీర్పును కాంగ్రెస్ అవమానిస్తోందని రవిశంకర్ ప్రసాద్, దేవేంద్ర ఫడ్నవీస్ వంటి వారు ఆరోపించారు. అయినా బహుళ ప్రతిపక్ష పార్టీలు, పౌర సమాజం, స్వతంత్ర దర్యాప్తు సంస్థలనుంచి ఆందోళనలు పెరుగుతూనే ఉన్నాయి. మొదట ఇసిఐ యంత్రాలతో చదువగలిగే ఓటర్ల జాబితాలను విడుదల చేయాలి. స్వతంత్ర పరిశీలనకు సిసిటివి ఫుజీలను భద్రపరచడం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వడం, ఓటర్ల నమ్మకాన్ని పెంచేందుకు ట్యాంపర్ ప్రూఫ్ రికార్డులను అందించడం వంటి డిమాండ్లను ప్రతిపక్షాలు చేస్తున్నాయి. తటస్థ ఏజెన్సీల ద్వారా ఓటర్ల జాబితా థర్డ్ పార్టీ ఆడిట్‌లో లోపాలు గుర్తించి సరిదిద్దాలని కూడా అంటోంది. 1951 నాటి ప్రజాప్రాతినిధ్యం చట్టానికి చట్టపరమైన సంస్కరణలు కావాలని కోరుతోంది. ఎన్నికల మోసానికి కఠిన శిక్షలు విధించాలి.

## టూరిస్టుల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ దళం



* తొలిదశలో టూరిజం శాఖకు 80 మంది పోలీసుల కేటాయింపు
* పోలీస్ శాఖ,టూరిజంల మధ్య సమన్వయ సమావేశంలో డీజీపీ

**హైదరాబాద్,ఆగస్ట్14 :**

తెలంగాణ రాష్ట్రంలో టూరిస్టుల భద్రత కోసం త్వరలో టూరిస్ట్ పోలీసులను కేటాయించనట్టు రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ వెల్లడిరచారు. తెలంగాణ టూరిజం శాఖ, పోలీస్ శాఖ ల మధ్య సమన్వయ సమావేశం బుధవారం నాడు డిజిపి కార్యాలయంలో జరిగింది. టూరిజం శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ , టూరిజం శాఖ ఎం.డి వి.క్రాంతి, ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం.డి సిహెచ్ .ప్రియాంక, ఇతర పోలీసు అధికారులు ఈ సమన్వయ సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.... తొలిదశలో టూరిజం శాఖకు అవసరమైన 80 మంది పోలీసు సిబ్బందిని త్వరలో కేటాయిస్తామని తెలియజేశారు. సెప్టెంబర్ 27వ తేదీన జరగనున్న వరల్డ్ టూరిజం డే సందర్భంగా టూరిస్ట్ పోలీసుల వ్యవస్థ సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రాంతాలైన అనంతగిరి, సోమశిల, రామప్ప, యాదగిరిగుట్ట, పోచంపల్లి, నాగార్జునసాగర్ ,బుద్ధవనం, భద్రాచలం, అమ్రాబాద్ తదితర ప్రాంతాలలో టూరిస్ట్ పోలీసులు పని చేస్తారని అన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి చెందేందుకు పోలీస్ శాఖ పర్యాటక శాఖకు పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. షూటింగ్ పర్మిషన్లు కోసం, ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం పర్యాటక శాఖ విధి విధానాలను రూపొందించాలని డిజిపి సూచించారు. తద్వారా ఆయా కార్యక్రమాలకు భద్రత కల్పించడం పోలీస్ సిబ్బందికి సులభం అవుతుందని తెలిపారు. ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం సినీ నిర్మతలు ముందుగా తెలియజేస్తే కార్యక్రమాలకు భద్రత కల్పించే సమయం దొరుకుతుందన్నారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ శ్రీ జయేష్ రంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలను చేపట్టనునట్లు తెలిపారు. విదేశీ టూరిస్టులతో పాటు దేశంలో ఉన్న టూరిస్టులు విస్తృతంగా పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారని వారికి భద్రత కల్పించేందుకు టూరిస్ట్ పోలీసు అవసరం ఉందని తెలిపారు. ఆధ్యాత్మిక, మెడికల్, వినోదాత్మక పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చే వారి భద్రత కోసం టూరిస్ట్ పోలీసులను కేటాయించాల్సి ఉందన్నారు. హైదరాబాద్ అడిషనల్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, మల్టీ జోన్ 2 ఐజిపి తఫ్సీర్ ఇక్బాల్, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ గజరావు భూపాల్, రాచకొండ డిసిపి ఇందిర, ఏఐజి రమణ కుమార్, తదితరులు సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.

## యూపీలో మాఫియా ఆగడాలకు చెక్

* యోగి ప్రభుత్వంపై ఎస్పీ ఎమ్మెల్యే ప్రశంసలు
* ఎమ్మెల్యే పూజాపాల్ వ్యాఖ్యలపై అఖిలేశ్ ఆగ్రహం
* పార్టీ నుంచి బహిష్కరిస్తూ ఉత్తర్వులు జారీ

**లక్నో,ఆగస్ట్14 :**



యూపీలో మాఫియా ఆగడాలపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉక్కుపాదం మోపుతున్నారని సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే పూజా పాల్ అభినందించారు. అయితే ఆమె ప్రశంసలపై ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ..ఆమెను పార్టీ నుంచి బహిష్కరించారు. ఇక వివరాల్లోకి వెళితే...తన భర్త బీఎస్పీ మాజీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్య కేసులో నిందితుడిగా ఉన్న అతీక్ అహ్మద్‌ను సమాధి చేసిన యోగి ప్రభుత్వం, తనతోపాటు అనేక మంది మహిళా బాధితులకు న్యాయం చేసిందని పూజాపాల్ అన్నారు. అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై 24గంటల పాటు సాగిన సుదీర్ఘ చర్చలో పాల్గొన్న ఆమె..నేరాల అదుపు కోసం తీసుకుంటున్న చర్యలపై రాష్ట్రం మొత్తం ముఖ్యమంత్రివైపే చూస్తోందన్నారు. నా భర్తను చంపింది ఎవరో అందరికీ తెలుసు. అతీక్ అహ్మద్ వంటి నేరగాళ్లపై అందరూ మౌనంగా ఉన్నప్పుడు అతడికి వ్యతిరేకంగా నా గళాన్ని వినిపించా. ఆ పోరాటంలో అలసిపోతున్న సమయంలో సీఎం యోగి నాకు న్యాయం చేశారు. నా వేదన విని న్యాయం చేసిన సీఎంకు కృతజ్ఞతలు. అతీక్ వంటి నేరగాళ్లపై తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. రాష్ట్రం మొత్తం నేడు ముఖ్యమంత్రిపై పూర్తి విశ్వాసంతో ఉందని పూజా పాల్ పేర్కొన్నారు. యూపీలో 2005లో బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్యకు గురికావడం అప్పట్లో సంచలనం రేపింది. పూజా పాల్‌ను వివాహం చేసుకున్న 10 రోజులకే ఆయన హత్యకు గురయ్యారు. నాటి ఉప ఎన్నికల్లో రాజుపాల్ చేతిలో ఓటమి పాలైన అష్రాఫ్ అహ్మద్ సోదరుడు అతీక్ సాయంతో ఈ దారుణానికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. గ్యాంగ్‌స్టర్ నుంచి రాజకీయ నేతగా ఎదిగిన అతీక్ అహ్మద్ గతంలో ఎమ్మెల్యేగా, ఎంపీగానూ పనిచేశాడు. అతీక్‌పై దాదాపు 100 క్రిమినల్ కేసులున్నాయి. ఆ తర్వాత వేర్వేరు కేసుల్లో అతీక్, అష్రాఫ్‌లు దోషులుగా తేలారు. 2023 ఏప్రిల్‌లో ఓ కేసు విచారణ సందర్భంగా వైద్య పరీక్షల కోసం తరలిస్తున్న సమయంలో జర్నలిస్టుల్లా వచ్చిన ముగ్గురు వ్యక్తులు అతీక్, అష్రాఫ్‌లను తుపాకులతో కాల్చి చంపారు. అంతకు కొన్ని గంటల ముందే అతీక్ కుమారుడు అసద్ కూడా పోలీసు ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. అయితే మాఫియా ఆగడాలపై ఉక్కుపాదం మోపుతున్నారంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్‌పై ఎస్పీ ఎమ్మెల్యే పూజా పాల్ ప్రశంసలు కురిపించిన వ్యవహారం కాస్త స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ క్రమంలోనే గంటల వ్యవధిలోనే ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆమెపై చర్యలకు ఉపక్రమించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ పూజా పాల్‌ను పార్టీ నుంచి బహిష్కరించారు. తక్షణమే ఇది అమల్లోకి వస్తుందని ఓ ప్రకటనలో తెలిపారు.

# వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

* తక్షణ సహాయ చర్యలకు సిద్ధం కావాలి
* సహాయక చర్యలకు జిల్లాకు కోటి విడుదల
* రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,ఆగస్ట్14 :**

వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు. మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

# గిరిజన రైతులకు మద్దతుగా నిలిస్తే అరెస్టులా

* ఆర్ఎస్ ప్రవీణ్ తదితరుల అరెస్ట్‌పై మండిపడ్డ కెటిఆర్

**హైదరాబాద్,ఆగస్ట్14 :**

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ.. ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులపై కర్కశంగా విరుచుకుపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనం దగ్గరలోనే ఉందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జోస్యం చెప్పారు. గురువారం హైదరాబాద్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. పోడు భూముల పట్టాల కోసం ఉద్యమిస్తున్న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దిందా రైతన్నలకు మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ సహా ఇతర నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా ఖండిరచారు. రైతుల చేతులకు సంకెళ్లు వేసి.. వారి పక్షాన పోరాడుతున్న వారిని అక్రమంగా నిర్బంధించడం రేవంత్ ప్రభుత్వ గుండాగిరికి నిదర్శనమని కేటీఆర్ అభివర్ణించారు. పోడు రైతులను వేధించడం ఆపి.. వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ డిమాండ్ చేశారు. కుట్రపూరిత అరెస్టులను మానుకుని కౌటాల పోలీసుల అదుపులో ఉన్న ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌తో సహా బీఆర్ఎస్ పార్టీ నేతలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. కుట్రపూరిత అరెస్టులను మానుకుని కౌటాల పోలీసుల అదుపులో ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో సహా బీఆర్ఎస్ నాయకులను తక్షణమే విడుదల చేయాలి. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులపై కర్కశంగా విరుచుకుపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ పతనం దగ్గర్లోనే ఉందని కేటీఆర్ హెచ్చరించారు.

# ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

* అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన
* కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

**నాగపూర్,ఆగస్ట్14 :**

అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన జరిగిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భారత్‌పాకిస్థాన్‌లు విభజనను గుర్తుచేసుకుంటే.. అనివార్య పరిస్థితుల్లోనే నాడు దేశ విభజన జరిగిందని గుర్తించాలని అన్నారు. ఏదో ఒకరోజు మళ్లీ అఖండ దేశంగా భారత్ మారుతుందని గడ్కరీ పేర్కొన్నారు. భారత్‌ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు. నాగ్‌పుర్‌లో రాష్ట్ర నిర్మాణ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. అప్పట్లో భిన్నత్వంలో ఏకత్వం భావనతో భారత్ దూసుకెళ్తోందన్న ఆయన.. సాయుధ బలగాల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆత్మనిర్భరత సాధించడంతోపాటు విశ్వగురువుగా భారత్ మార్చేందుకు కృషి చేయాలని గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో భారత్ బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుందన్నారు. ఆర్థికంగా, రక్షణ, సైన్స్ అండ్ టెక్నాలజీ, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో అగ్రగామిగా ఉండటంతోపాటు ప్రతి పౌరుడు దేశభక్తితో ఉన్నప్పుడే 'విశ్వగురువు'గా మారుతుందన్నారు.

# పెద్దమ్మ గుడి కూల్చివేతపై విచారణ

* అమ్మవారి విగ్రహం భద్రపర్చండి
* కూల్చివేత వివరాలు తెలపాలన్న హైకోర్టు

**హైదరాబాద్,ఆగస్ట్14 :**

బంజారాహిల్స్ రోడ్ నెం.12 పెద్దమ్మ గుడి కూల్చివేతపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని భద్రంగా భద్రపరచాలని సూచించింది. విగ్రహం కూల్చివేతపై పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 18కు వాయిదా వేసింది. పెద్దమ్మ గుడి కూల్చివేతపై హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ నమోదైంది. అక్రమంగా కూల్చిన ఆలయాన్ని తక్షణమే నిర్మించాలని పల్లె వినోద్ కుమార్ అనే న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఇవాళ విచారణ చేపట్టిన న్యాయస్థానం విగ్రహాన్ని భద్రపరిచి.. కూల్చివేతలకు గల ఆధారాలను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. బంజారాహిల్స్‌లోని పెద్దమ్మగుడి కూల్చివేతపై కొద్ది రోజులుగా వివాదం సాగుతోంది. కూల్చివేతకు నిరసనగా హిందూ సంఘాలు పెద్దఎత్తున నిరసనలు తెలిపారు. ఈ మేరకు గత మంగళవారం కుంకుమార్చాన పూజకు పిలుపునిచ్చారు హిందూ సంఘాల ప్రతినిధులు. ఈ పిలుపుతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బంజారాహిల్స్‌కు వెళ్లే అన్ని మార్గాలనూ మూసివేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పెద్దమ్మగుడి దగ్గర భారీగా పోలీసులను మోహరించారు. కాగా, తాజాగా ఈ ఘటనపై హైకోర్టులో విచారణ జరిగింది.

# నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం

**మక్తల్,ఆగస్ట్14 :**

నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయపరమైన పరిహారం చెల్లించేంతవరకు భూసేకరణ చేపట్టరాదని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న పాదయాత్రను పోలీసులు అడ్డుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజవర్గానికి చెందిన వందలాది మంది మక్తల్ మండలంలోని కాట్రేవపల్లి, ఎర్నాగానిపల్లి, కాచ్ వార్ గ్రామాల రైతులు మక్తల్ తహసీల్ కార్యాలయం వరకు పాదయాత్రను ప్రారంభించారు. జిల్లా భూ నిర్వాసితుల జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి అధ్యక్షతన ప్రారంభించిన పాదయాత్రను అనుమతుల పేరిట పోలీసులు అడ్డుకొని రైతులను అడ్డుకున్నారు. పాదయాత్రకు నేషనల్ హైవే అథారిటీ అనుమతులు కావాలంటూ దాదాపు నాలుగు గంటల వరకు కచ్‌వార్ గ్రామం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. చివరకు నారాయణపేట డీఎస్పీ లింగయ్య ఆంక్షలతో అనుమతి ఇవ్వడంతో పాదయాత్ర కొనసాగింది. మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి బలవంతపు భూసేకరణ నిలిపివేయాలని, భూముల బేసిక్ ధరను నిర్ణయించేందుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

* రాయబరేలిలో రాజీనామా చేసి పోటీ చేసే దమ్ముందా
* అక్కడ దొంగ ఓట్లతోనే రాహుల్ గెలవగలిగాడు
* అఖిలేశ్, డిరపుల్, డైమండ్ హార్బర్, వయనాడ్‌లపై అనుమానాలు
* మీడియా సమావేశంలో రాహుల్‌పై మండిపడ్డ ఎంపీ రఘునందన్



**హైదరాబాద్,ఆగస్ట్14 :**

దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాలెట్ పేపర్ కాదని ఆ నాటి రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించింది. రాయ్‌బరేలిలో రాహుల్ రాజీనామా చేయాలి. రాహుల్ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తామని అన్నారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు. బిహార్‌లో ఓడిపోతారు కాబట్టి ఈవీఎంలు పనిచేయడం లేదంటున్నారు. ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్‌గాంధీ. రాహుల్‌గాంధీ గెలిచిన రాయ్‌బరేలిలో 2లక్షల ఓట్లు అనుమానంగా కనిపిస్తున్నాయి. అక్కడ దొంగ ఓట్లతో గెలిచారు..రాహుల్ ఎన్నికను రద్దు చేయాలని కోరబోతున్నామని అన్నారు. రాయబరేలి రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికకు సిద్ధమా? అని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. మొదట్లో బీజేపీ ఈవీఎంలను వ్యతిరేకించింది.. కానీ శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాత ఈవీఎంలకి మద్దతు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు కరెక్ట్.. ఓడితే రాంగ్ అంటున్నారు.. రాజీవ్ గాంధీ ఆలోచన ప్రోగ్రెస్, రాహుల్ గాంధీ ఆలోచన డిస్ట్రక్టివ్ అని విమర్శించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని.. బంగ్లాదేశ్ అక్రమ వలస దారులను గుర్తించి ఓటు తీసేస్తారనే భయపట్టుకుందన్నారు. రాహుల్ గాంధీ గెలిచిన రాయబరేలిలో 2 లక్షల ఓట్లపై అనుమానం ఉందని.. 71 వేల 977 ఫేక్ ఓటర్స్ ఉన్నారనన్నారు ఎంపీ రఘునందన్‌రావు. 92 వేల 447 మాస్ ఓటర్ నమోదు చేశారని... 54 వేల ఫేక్ బర్త్ డే సర్టిఫికేట్‌లు పెట్టారని ఆరోపించారు. బెంగాల్‌లో డైమండ్ హార్బర్ నియోజకవర్గంపై, యూపీలో అఖిలేష్ యాదవ్ సతీమణి డిరపుల్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంపై మాకు అనుమానాలున్నాయని రఘునందన్ అన్నారు. ఓడిపోతే ఈవీఎంల మీద బురదజల్లి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థలను కాంగ్రెస్ గౌరవించడం లేదు. ఆరోపణలు చేసే ముందు శాస్త్రీయంగా వ్యవస్థల మీద అధ్యయనం చేయాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు నిర్వహించాలి. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తే కేసీఆర్ ఎట్లా ఓడిపోతారు. బంగ్లాదేశ్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో గోడ కట్టాలన్న ప్రతిపాదనను మమత బెనర్జీ తిరస్కరించారు. సరిహద్దు గోడ లేకపోవడం వల్లే బెంగాల్ ద్వారా చొరబాటు దారులు దేశంలోకి ప్రవేశిస్తున్నారు. కేటీఆర్‌కు ఎండదెబ్బ కొట్టి తిక్కతిక్కగా మాట్లాడుతున్నారు. కోర్టు తీర్పులు భాజపాకి ఎందుకు చెంప పెట్టు అవుతాయి. ఎమ్మెల్సీల రద్దుపై తుది తీర్పు ఉంది. తుది తీర్పు వచ్చాక చెంప దెబ్బ ఎవరికి తగులుతుందో చూద్దాం అని రఘునందన్‌రావు అన్నారు. తన నియోజకవర్గంలో కూడా రోహింగ్యలకి ఓటు ఇచ్చారన్నారు. ఫారిన్ ఆర్గనైజేషన్ లు ఏజెన్సీలు దేశ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నాయని.. ఫండిరగ్ చేస్తున్నాయన్నారు. దొంగ ఓట్లతో గెలిచారని కోర్టు చెబితే ఇందిరా గాంధీ ముఖం చూపించలేక కొంగు కప్పుకొని పోయిందని విమర్శించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్‌తో నిర్వహించాలని సూచించారు.



## సింగపూర్ తెలుగు సభలకు కెటిఆర్‌కు ఆహ్వానం

**హైదరాబాద్,ఆగస్ట్14 :**

సింగపూర్‌లోని ప్రముఖ తెలుగు సాంస్కృతిక సంస్థ 'సింగపూర్ తెలుగు సమాజం' తన స్వర్ణోత్సవ వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ప్రధాన అతిథిగా ఆహ్వానించింది. ఆగస్టు 31వ తేదీన మెరీనా బే సాండ్స్ సింగపూర్ వేదికగా ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ మేరకు కేటీఆర్‌కు సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షుడు బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి అధికారికంగా లేఖ రాశారు. తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం సింగపూర్ తెలుగు సమాజం కృషి చేస్తుందని శ్రీనివాసరెడ్డి ఆ లేఖలో తెలిపారు. సింగపూర్‌లో ఉండే తెలుగు ప్రజల మధ్య ఐక్యత పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. తెలంగాణ సాంస్కృతిక, రాజకీయ వారసత్వానికి ప్రతినిధి అయిన కేటీఆర్ రాక సింగపూర్ తెలుగు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొని తమ సంస్థకు గౌరవం ఇవ్వాల్సిందిగా ఆయన కేటీఆర్‌ను కోరారు. సింగపూర్ తెలుగు సమాజం ఆహ్వానాన్ని కేటీఆర్ అంగీకరించారు.

# పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

* డిగ్రీ పూర్తిచేయలేని వారికోసం అవకాశం
* ఓపెన్ వర్సిటీతో తెలంగాణ పోలీస్ శాఖ ఒప్పందం



**హైదరాబాద్,ఆగస్ట్14 :**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలంగాణ పోలీసుశాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దూరవిద్య విధానంలో కానిస్టేబుళ్లు డిగ్రీ చదివేందుకు వీలుగా యూనివర్సిటీ, పోలీసు అధికారులు ఎంఓయూ చేసుకున్నారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలను డీజీపీ జితేందర్, వర్సిటీ ఉన్నతాధికారులు మార్చుకున్నారు. డిగ్రీ పూర్తికాని కానిస్టేబుళ్లు, ఏఎస్సైలకు దూరవిద్య విధానం అమలు చేయనున్నారు. కానిస్టేబుళ్లకు కోర్సు మెటీరియల్, స్టడీ సెంటర్ యాక్సెస్ ఇస్తామని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణా పోలీస్ డిపోర్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న వారందరికీ గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించామని డీజీపీ జితేందర్ తెలిపారు. అందులోభాగంగా గురువారం హైదరాబాద్‌లో తెలంగాణా పోలీస్, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. పోలీస్ డిపోర్టుమెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు. అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు. వాని గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చు కున్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామన్నారు. డీజీపీ జితేంద్రకి వచ్చిన అలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం లేదా డిగ్రీ మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు. అలాంటి వారికి మా యూనివర్సిటీ ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒకవైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.

# కాశ్మీర్ క్లౌడ్ బస్ట్‌లో 38 మంది మృత్యువాత



* భారీ వర్షంతో పలువురికి తీవ్ర గాయాలు
* సహాయక చర్యలకు తిగిన ఎన్‌డీఆర్ఎఫ్ దళాలు

**శ్రీనగర్,ఆగస్ట్14 :**

జమ్మూకాశ్మీర్ కిష్టావర్ జిల్లా పద్దార్ సబ్ డివిజన్ పరిధిలోని చిషోటీ గ్రామ పరిసర ప్రాంతంలో గురువారం జరిగిన క్లౌడ బస్ట్‌లో 38 మంది మృత్యువాత పడ్డారని సమాచారం. ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంటన్నారు. మేఘ విస్ఫోటనం కారణంగా సంభవించిన మెరుపు వరదలతో 38 మంది మరణించారు. 75 మంది తీవ్రంగా గాయపడ్డారు. మాచైల్ మాతా యాత్ర మార్గంలో ఈ గ్రామం ఉండడంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. ఇక క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రికి జిల్లా యంత్రాంగం తరలించింది. మరో 70 మందిని సహాయక బృందాలు రక్షించాయి. మేఘ విస్ఫోటనం అనంతరం చోటు చేసుకున్న పరిణామాలపై గవర్నర్, సీఎంలతో కేంద్ర మంత్రి అమిత్ షా ఫోన్ చేసి మాట్లాడారు. అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భద్రతా దళాలు, పోలీసులు సంయుక్తంగా ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడిరచారు. అయితే ఈ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కిష్టావర్ డిప్యూటీ కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనపై జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వరద కారణంగా 12 మంది మరణించడంపై ఆయన దిగ్భాం□`రతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. అలాగే సహాయక చర్యలు తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులకు గవర్నర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇంకోవైపు దేశ రాజధాని ఢల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌లో ఎడతెరపిలేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ రోజు అంటే గురువారం ఢల్లీ, పరిసర ప్రాంతాల్లో మరింతగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడిరచింది. ఇక హిమాచల్ ప్రదేశ్ అంతటా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశించిన నాటి నుంచి ఇప్పటివరకూ 241మంది మరణించారని ఆ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడిరచింది. వారంతా.. వర్షాధార విపత్తులతోనే మరణించారని వివరించింది.




# నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

* మైనర్ బాలికపై అత్యాచారం..హత్య కేసులో ఉరిశిక్ష

**నల్గొండ,ఆగస్ట్14 :**

నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడిరచింది. మైనర్ బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్య చేసిన నిందుతుడికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. పోక్సో, హత్య కేసులో నిందుతుడికి ఉరిశిక్ష విధించింది. అంతేకాదు జరిమానాగా లక్షా పది వేల రూపాయలు కట్టాలని ఆదేశించింది. నిందుతుడికి ఉరిశిక్ష విధించిన నల్గొండ కోర్టుపై బాధిత కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కూతురికి ఇన్నాళ్లకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2013లో మొహమిా ముక్రమ్ అనే వ్యక్తి 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారం చేశాడు. అనంతరం మైనర్ బాలికను హత్య చేశాడు. హత్య అనంతరం మృతదేహాన్ని నాలాలో పడేశాడు. మూడు రోజుల తర్వాత పోలీసులు బాలిక మృతదేహాన్ని గుర్తించారు. నిందితుడిపై నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. 2015లో ఛార్జ్ షీట్ దాఖలు అయింది. గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరిగాయి. పోక్సో, హత్య నేరం కేసులో తాజాగా నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడిరచింది. పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తీర్పు వెలువరించారు. మైనర్ బాలికపై అత్యాచారం చేయడంతో పాటు హత్యకు పాల్పడిన కేసులో నిందితుడికి పోక్సో చట్టం కింద కోర్టు ఉరిశిక్ష విధించింది. 2013లో నిందితుడు మోహమ్మిా ముకఱ్ఱము, 12 ఏళ్ల బాలిక నల్గొండలోని ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను హత్య చేసి మృతదేహాన్ని కాలువలో పడేశాడు. దీనిపై వన్‌టౌన్ పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం, హత్యా నేరం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరగగా, నేడు పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తుదితీర్పు వెలువరించారు.

## జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ కార్యదర్శిగా కోల రమేష్



**శెనార్తి మీడియా, కరీంనగర్:**

మారుతీ నగర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్త కోల రమేష్‌ను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. 2023లో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతి గోపి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన కోల రమేష్, జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని పార్టీ తీసుకున్న నిర్ణయంపై విస్తృత ప్రచారం నిర్వహించారు. పార్టీకి అందించిన సేవలకు గుర్తింపుగా బీసీ సెల్ కార్యవర్గంలో అవకాశం కల్పించినట్లు పులి ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా కోల రమేష్, తనకు ఈ పదవి రావడానికి సహకరించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, డిసిసి బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్‌తో పాటు సీనియర్ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.



## ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్లిప్‌కార్ట్ క్యాంపస్ ప్లేస్‌మెంట్

- టీం లీడర్ పోస్టులకు ఐదుగురు ఎంపిక

**శెనార్తి మీడియా, కరీంనగర్:**

బొమ్మకల్లోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంఎంబీఏ విద్యార్థులకు మ్యాజిక్ బస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్లిప్‌కార్ట్ సంస్థ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 50 మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో 5 మంది టీం లీడర్ పోస్టులకు షార్ట్‌లిస్ట్ అయ్యారు. ఎంపికైన వారికి నెలకు రూ. 30వేల వేతనం ఉంటుందని కళాశాల చైర్మన్ తెలిపారు. సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల ఫౌండర్ దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. నాగేంద్ర సింగ్, ఏవో రాజశేఖరరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పి. కిషోర్, ఎంబీఏ విభాగాధిపతి, ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. సీహెచ్. ప్రవీణ్‌కుమార్, డా. జి. సంతోషి, డి. రజిత రెడ్డి, మహమ్మద్ ఇలియాస్ అలీ, మహమ్మద్ అజారుద్దీన్, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## హైవే లారీ దోపిడీ ముఠా అరెస్ట్

**కామారెడ్డి, ఆగస్టు 14**

హైవే రోడ్డుపై వెళ్తున్న రన్నింగ్ లారీలను టార్గెట్ చేసి దారి దోపిడీలకు పాల్పడుతున్న మధ్యప్రదేశ్ కు చెందిన అంతరాష్ట్ర ముఠాలోని ముగ్గురు సభ్యులను అరెస్టు చేసినట్టు జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర తెలిపారు. గురువారం ఎస్పీ ఆఫీసులో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గత నెల 11 న లారీ కంటైనర్ లోకి చొరబడి మొబైల్ ఫోన్లు హెడ్ సెట్ లు దొంగిలించారనీ కేసు నమోదు అయ్యింది. కేసును చేదించడానికి ఏఎస్పీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో రెండు స్పెషల్ టీంలను ఏర్పాటు చేసి దర్యాప్తును వేగవంతం చేయగా ముఠాలోని ఐదుగురు సభ్యులలో ముగ్గురుని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. అరెస్ట్ చేయబడిన నిందితులు మాల్వియా దీపక్ (30), దేవిసింగ్ సిసోడియా(47), రితిక్ ఝూంజ(26)మధ్యప్రదేశ్ కు చెందినవారని తెలిపారు. మిగిలిన ఇద్దరు నిందితులైన ప్రదీప్ హూడ, మాల్విక్ దీపక్ కుమార్ ను తట్టుకోవడం కోసం టీం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిందితుల నుండి ఒక పల్సర్ బైక్ ఒక చాకు మూడు మొబైల్ ఫోన్స్ ఒక కట్టరు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసును త్వరితగతిన ఛేదించిన కామారెడ్డి రూరల్ సీఐ ఎస్ రామన్, దేవునిపల్లి ఎస్సై బి. వీ రంజిత్, మాచారెడ్డి ఎస్ఐ ఎస్.అనిల్, కానిస్టేబుల్స్ రవి కిరణ్, రామస్వామి, అరుణ్ బందగిస, సిసిఎస్ సిబ్బంది శ్రీనివాస్, లక్ష్మీకాంత్, పిఎస్ సిబ్బందిని సబ్ డివిజన్ పోలీస్ అధికారి చైతన్య రెడ్డి, జిల్లా ఎస్పీ అభినందించారు.

**స్పెషల్ డ్రైవ్ ద్వారా 154 ఫోన్ల రికవరి**

పోగొట్టుకున్న, చోరీకి గురైన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ సాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్ఎస్ఐ, 12 మంది కానిస్టేబుల్స్ తో ప్రత్యేక టీం ఏర్పాటు చేయగా వారు గత 7 రోజులలో 154 ఫోన్లను రికవరీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# స్థానిక ఎన్నికలకు.. సమాయత్తం

- అన్ని ఏర్పాట్లు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- ముంచుకొస్తున్న గడువు.. ఈ నెల 18న కేబినెట్ భేటీ..
- పార్టీ పరంగా రిజర్వేషన్ల అమలు..?
- కాంగ్రెస్ పెద్దల ఆలోచన

**శెనార్తి మీడియా, కరీంనగర్ :**

స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమవుతున్నది. సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఉండగా ఆ మేరకు వేగంగా పావులు కదుపుతున్నది. సత్వరమే ఎన్నికలు నిర్వహించేందు కు రెడీ అవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే ఎన్నికల కమిషన్ షెడ్యూలు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉంది. ఈ మేరకు అధికార పార్టీ కాంగ్రెస్ స్థానిక సంస్థల్లో జెండా ఎగురవేయా లని ఉత్సాహంతో ముందుకు సాగుతున్నది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు స్థానిక సంస్థలను చేజిక్కించుకుంటే రాబోయే రోజుల్లో మరింత బలపడవచ్చనే ఆలోచనతో కాంగ్రెస్ ముందుకు వెళు తున్నది. అదేవిధంగా బిజెపి.. బీఆర్ఎస్ నేతలు గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తున్నారు. ఆయా పార్టీల నేతలు కాంగ్రెస్ పార్టీకి దీటుగా అభ్యర్థులను రంగంలోకి దించి విజయం సాధించేలా పావులు కలుపుతున్నారు. ప్రభుత్వం త్వరగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు అన్ని రకాలుగా పనులను వేగవంతం చేస్తున్నది. ఇన్ని రోజులు బీసీ రిజర్వేషన్ల పెంపు అంశం కోసమే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వం వాయిదా వేస్తూ వచ్చింది. కానీ అసెంబ్లీ ఆమోదించి పంపిన బిల్లుతోపాటు పంచాయతీరాజ్ చట్ట సవరణ ఆర్డినెన్స్ సైతం రాష్ట్రపతి పక్కన పెట్టేయడంతో కొంత కాంగ్రెస్ పార్టీ ఇరకాటంలో పడ్డట్టు అయింది. వాటి అమలు కోసం ఢిల్లీలో ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు మంత్రివర్గం ఎంపీలు ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున ధర్నా చేసినా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఎటూ తేల్చలేకపో తున్నది. కేంద్ర ప్రభుత్వం తేల్చకపోవడంతో కాంగ్రె స్ పార్టీ ప్రత్యామ్నాయంగా పార్టీ తరఫున బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నట్టు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఆ దిశగా కాంగ్రెస్ అధినాయకత్వం ముందుకు వెళుతున్నది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ల సలహా తీసుకునేందుకు ఈనెల 17వ తేదీన పిఏసీ సమావేశం నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు నిర్వహించాలనే పట్టుదలతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు. పీఏసీ మీటింగ్ తర్వాత మంత్రివర్గ సమావేశం ఏర్పాటుచేసి రిజర్వేషన్లపై అధికారిక ప్రకటన చేస్తారని, ఆ తర్వాత పంచాయతీ ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ జారీ చేసే అవకాశముందని అధికారవర్గాలు చెప్తున్నాయి.. మరోవైపు సర్కారు నుంచి వస్తున్న సంకేతాలతో ఈసీ కూడా ఎన్నికల ఏర్పాట్లను వేగవంతం చేసింది. పోలింగ్ కోసం గుజరాత్ నుంచి రాష్ట్రానికి 37,530 బ్యాలెట్ బాక్సులను తెప్పిస్తున్నది. ఇప్పటికే పలు జిల్లాలకు బ్యాలెట్ బాక్సులు చేరుకున్నాయి.

**పార్టీ ద్వారా 42 శాతం రిజర్వేషన్లు..**

బీసీ బిల్లులు, పంచాయతీ రాజ్ చట్టసవరణ ఆర్డినెన్స్ ను కేంద్రం ఆమోదించకపోవడంతో ఇతర మార్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్వేషిస్తున్నది. ఇందులో భాగంగానే పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలుచేయాలనే ఆలోచనలతో ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. బీసీ బిల్లులను రాష్ట్రపతి ఆమోదించకుంటే రిజర్వేషన్ల కోసం ప్రత్యేక జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావించింది. కానీ నాటి బీఆర్ఎస్ సర్కారు 2018 లో తెచ్చిన పంచాయతీరాజ్ చట్టం లోని సెక్షన్ 286 ఇందుకు ఆటంకంగా మారింది రిజర్వేషన్లు ఎట్టిపరిస్థితుల్లో 50 శాతం మించరాదనే నిబంధన ఉంది. దీంతో నెల క్రితమే ఈ నిబంధనను మారు స్తూ రాష్ట్ర సర్కారు ఆర్డినెన్స్ తేగా, దానిని సైతం ఇటు గవర్నర్, అటు రాష్ట్రపతి ఆమో దించలేదు. ఇక ప్రభుత్వం ముందు పార్టీపరంగా 42 రిజర్వేష న్లు ఇవ్వడం తప్ప వేరే మార్గం కనిపించడం లేదు. ఈ క్రమంలో సీఎం సోమవారం పీసీసీ చీఫ్ కాంగ్రెస్ తరఫున బీసీ రిజర్వేషన్ల ప్రకటనపై చర్చించారు. సీనియర్ల సలహా తీసుకు నేందుకు 16 లేదంటే 17 తేదీల్లో పీఏసీ సమావేశం నిర్వహించాలని ఇద్దరు. నేతలూ నిర్ణయించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కాంగ్రెస్లో ఇప్పటికే ఏకాభిప్రా యం ఉన్నందున పీఏసీ అంగీకారం ఇక లాంఛనమే. ఈ నెల 18న కేబినెట్లో చర్చించి, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వనున్నారు. లోకల్ బాడీ ఎన్నికలకు రెడీ అవుతున్న ఈసీ అధికారులు తెలంగాణకు గుజరాత్ నుంచి బ్యాలెట్ బాక్సులు తీసుకొస్తున్నారు. గుజరాత్లోని వివిధ జిల్లాల్లో 37,692 బాక్సులు ఉండగా, రాష్ట్రానికి 37,530 బాక్సు లను తెప్పిస్తున్నారు. 730 బ్యాలెట్ బాక్సులు కరీంనగర్ కు చేరుకున్నాయి.



**కేంద్రం నుంచి రాని నిధులు..**

రాష్ట్రంలో సర్పంచుల పదవీ కాలం ముగిసి దాదాపు 18 నెలలు అవుతున్నది. 2024 ఫిబ్రవరిలో ప్రత్యేక అధికారుల పాలన షురూ అయింది. 6 నెలల్లోగా ఎన్నికలు జరపాల్సి ఉన్నా.. బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర సర్కారు నిర్ణయించడంతో ఆలస్యమవుతూ వచ్చింది. అనంతరం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన కోసం సీఎం రేవంత్ నేతృత్వంలో ని తెలంగాణ సర్కారు తీవ్రంగా శ్రమించింది. రాష్ట్ర ప్రణాళికా విభాగం ఆధ్వర్యంలో అత్యంత శాస్త్రీయం గా కులగణన చేపట్టింది. ఈ సర్వే ప్రకారం రాష్ట్రం లో బీసీలు 56.33 శాతం ఉన్నట్లు తేల్చింది. దీంతో విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేష న్లను 42 శాతానికి పెంచుతూ ప్రవేశపెట్టిన బిల్లుల ను మార్చి 17న ఉభయసభలు ఆమోదించాయి. కానీ, రెండు బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదు. దీని వల్ల ఎన్నికలు ఆలస్యం కాగా, పాలక వర్గాలు లేవనే సాకుతో పంచాయతీల కు కేంద్రం నిధులు అపేసింది. రాష్ట్రంలోని 12,760 పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధుల కింద ప్రతి నెలా రూ.180 కోట్లు రావాల్సి ఉంది. కానీ, 15 నెలలకు సంబంధించి దాదాపు రూ.2,700 కోట్లపైగా నిలిచిపోయాయి. దీంతో పల్లెల్లో అభివృద్ధి పనులు ఆగి పోయాయి. ఈ నేపథ్యంలోనే ఇంకా ఆలస్యం చేయడం ఏమాత్రం మంచిదికాదని భావిస్తున్న సర్కారు హైకోర్టు విధించిన గడువులోగానే ఎన్నికలు నిర్వహించేందుకు శరవేగంగా అడుగులు వేస్తున్నది.

### పార్టీల ప్రత్యేక నజర్

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా లో స్థానిక సంస్థలను పెద్ద సంఖ్యలో చేజిక్కించుకునేందుకు మంత్రులు దుద్ది ళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూ రి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక దృష్టి సారించా రు. ఇప్పటి నుంచి స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరిం చాల్సిన వ్యూహాలకు పదును పెడుతున్నారు. కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు ఇతర మున్సిపల్ కార్యాలయాలు తోపాటు పెద్ద సంఖ్యలో స్థానిక సంస్థల్లో విజయం సాధించేలా ముందుకు సాగుతు న్నారు. కరీంనగర్ ఎంపీ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ స్థానిక సంస్థల ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ఇప్పటికే బీజేపీ నాయకులు కార్యకర్తలతో తరచూ సమావేశం అవుతున్నారు. అభ్యర్థుల కోసం ప్రత్యేక దృష్టి పెట్టారు. బలమైన అభ్యర్థులను రంగంలోకి దించి విజయం సాధించేలా కార్యాచరణ రూపొంది స్తున్నారు. కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు మున్సిప ల్ స్థానిక సంస్థల్లో పాగావేసి రాబోయే అసెంబ్లీ ఎన్నికల వరకు బిజెపి పార్టీ ప్రత్యామ్నాయంగా చూపించేందుకు బండి సంజయ్ కుమార్ ముందుకు సాగుతున్నారు. అదేవిధంగా కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకరు మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఇతర నేతలు బీఆర్ఎస్. ప్రభావం తగ్గకుండా స్థానిక సంస్థల్లో పాగా వేయా అనే లక్ష్యంతో కార్యచరణ రూపొందిస్తున్నారు. ఎక్కువ స్థానాలను చేజిక్కించుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్కు ప్రజల్లో మంచి స్పందన ఉందని అత్యధికంగా స్థానాలు గెలుచుకుంటామని బిఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అతికొద్ది రోజుల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఆయా పార్టీలకు అగ్ని పరీక్ష అని చెప్పవచ్చు. ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని విధాల రెడీ అయింది. రా ష్ట ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేందుకు సర్వసన్నద్ధతతో ఉంది.

## ఆగస్టు 14 దేశ చరిత్రలో చీకటి రోజు

**దేశ విభజన గాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేము : బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**




**శెనార్తి మీడియా, కరీంనగర్:**

1947 ఆగస్టు 14 భారతదేశ చరిత్రలోనే అత్యంత హింసాత్మక, అర్థరహిత, మత ప్రాతిపదికన జరిగిన విభజన దినమని, ఈ గాయాన్ని భారతీయులు ఎప్పటికీ మర్చిపోలేరని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. విభజన గాయాల స్మృతి దినం సందర్భంగా గురువారం కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ నుండి బస్టాండ్ వరకు బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాట్లాడి గంగాడి కృష్ణారెడ్డి బ్రిటిష్ వలస పాలకు ల దుర్నీతితో, క్రూరత్వంతో పాకిస్తాన్ అనే కొత్త దేశం ఏర్పడిందని, విభజన హింసలో లక్షలాది మంది నిరాశ్రయులయ్యారని, వేలాది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. "స్వాతంత్రం లభించిన ఆనందంతో పాటు విభజన వల్ల అమాయకుల రక్తపాతం దేశ చరిత్రలో శాశ్వత గాయంగా మిగిలింది. స్వరాజ్యం రక్తపుటడుగుల మీదే వచ్చింది" అని ఆయన పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరం ఆగస్టు 14న విభజన సంస్మరణ దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బత్తుల లక్ష్మినారాణ, మాడ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు సియెచ్ నర్సింహరాజు, రాపర్తి ప్రసాద్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దుర్శెట్టి సంపత్, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దులం కళ్యాణ్, ఇతర పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు దుస్తులు, షూలు పంపిణీ

**శెనార్తి మీడియా, బెజ్జంకి:**

మండలంలోని గుండారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు క్రీడా దుస్తులు, షూలను దాతలు ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కోరుకొప్పుల సంపత్ గౌడ్ రూ.25,000 విలువ గల క్రీడా దుస్తులు అందించగా, మాజీ ఎంపీటీసీ ఎలుక లతదేవయ్య రూ.11,000 విలువ గల షూలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వయంగా చేయూతనివ్వడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉండ్రాళ్ల తిరుపతి హర్షం వ్యక్తం చేసి, దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, అంజుమ్, తల్లిదండ్రులు ఎలుకంటి శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, రాజు, సంతోష్, పర్ష రాములు తదితరులు పాల్గొన్నారు.

## పీజీ పరీక్షా కేంద్రం పరిశీలన

**కామారెడ్డి/భిక్కనూర్, ఆగస్టు 14 :**

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో పీజీ రెండవ, నాల్గవ సెమిస్టర్ పరీక్షలు గురువారం నుండి ప్రారంభమైనందున పరీక్షల నియంత్రణ అధికారి డా. సంపత్ కుమార్ సౌత్ క్యాంపస్ పరీక్ష కేంద్రాన్ని ప్రిన్సిపాల్ డా. ఆర్ సుధాకర్ గౌడ్ తో కలిసి పరిశీలించారు. ఉదయం 10 గంటలకు నిర్వహించిన నాల్గవ సెమిస్టర్ పరీక్షకు మొత్తం 171 మంది విద్యార్థులకుగాను 169 మంది హాజరవ్వగా, ఇద్దరు గైర్హాజరు అయ్యారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.

## చేగుంట లో యూరియా కోసం బారులు

**చేగుంట, ఆగస్టు 14:**

మెదక్ జిల్లా, చేగుంట లోనీ ఆగ్రో రైతు సేవ కేంద్రం ముందు రైతులు భారీగా లైన్ లో నిలబడి యూరియా కొనుగోలు చేస్తున్నారు. అగ్రోస్ వాళ్లు యూరియా కావలిసిన రైతులు తమ ఆధార్ కార్డు , పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ తప్పనిసరిగా తీసుకురవాలి బోర్డు పెట్టారు. ఒకవైపు భారీ నుండి, అతిభారీ వర్షాలు అని ప్రభుత్వ అధికారులు ప్రకటించిన, లెక్క చేయకుండా రైతులు యూరియా కోసం కష్టాలు తప్పడం లేదు అని వాపోతున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం యూరియా పైన దృష్టి సారించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.





# ప్రజల రక్షణకు అన్ని ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**శెనార్తి మీడియా, మంచిర్యాల:**

వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రాబోయే రెండు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజల రక్షణ కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం మంచిర్యాల తిలక్ నగర్ చెరువును డీసీపీ ఎ భాస్కర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వరద పరిస్థితులను ఎదుర్కొనేందుకు పోలీస్, రెవెన్యూ, పంచాయతీ శాఖల సమన్వయంతో బందోబస్తు చేపట్టామని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. జిల్లాలో 90 మంది సభ్యులతో మూడు ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని, కావలసిన పరికరాలు, అవుట్ బోర్డ్ మోటారుతో గాలితో కూడిన రబ్బరు పడవ, లైఫ్‌బాయ్, లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని, పాఠశాలలకు గురువారం సెలవు ప్రకటించినట్లు వెల్లడించారు. ప్రాణ, పశు, ఆస్తి నష్టం జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీసీ నస్పూర్ ఎస్ ఐ ఉపేందర్ రావు, ఆర్ ఐ అశోక్, ఆర్ ఎస్ ఐ సురేష్, హెడ్‌కానిస్టేబులు రాంబాబు, తిరుపతి, కానిస్టేబుల్ లు ప్రసాద్, మహేష్, వెంకటేష్, సాయి, అశోక్, నవీన్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ

**జిల్లా సర్వే, భూరికార్డుల ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్**

**శెనార్తి మీడియా, మంచిర్యాల :**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 18న ఉదయం 10 గంటల నుండి రెండో బ్యాచ్‌కు ఎంపికైన లైసెన్స్డ సర్వేయర్ అభ్యర్థులకు శిక్షణ నిర్వహిస్తామని జిల్లా సర్వే, భూరికార్డుల ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్ తెలిపారు. అభ్యర్థులు తమ ఎస్ఎస్‌సి, విద్యార్హత, కమ్యూనిటీ సర్టిఫికెట్లు నిజప్రతులతో పాటు ఒక సెట్ నకలులతో హాజరుకావాలని తెలిపారు. సివిల్ సర్జన్ జారీ చేసిన శారీరక ధృఢత్వ ధృవీకరణ పత్రాన్ని కూడా సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు 9676993237 నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

## యూరియా బస్తాల అక్రమ రవాణా పట్టివేత

**శెనార్తి మీడియా, మంచిర్యాల :**



కోటపల్లి పోలీసులు భారీగా యూరియా, డి.ఏ.పీ బస్తాలను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టివేశారు. తెల్లవారుజామున రాపనపల్లి చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఉదయం 4.30 గంటల సమయంలో బొలెరో వాహనం (టిఎస్ 19 టి ఏ 3871) లో గోగు రాజమల్లు (రాయపేట, చెన్నూర్ మండలం) 20 కిలోల యూరియా 30 బస్తాలు, డి.ఏ.పీ 32 బస్తాలు, మొత్తం 62 బస్తాలను సరైన ఆధారాలు లేకుండా తరలిస్తున్నట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న కోటపల్లి వ్యవసాయ అధికారి రత్న సాయికృష్ణ రెడ్డి తనిఖీ చేసి, ఇవి చెన్నూర్‌లోని లక్ష్మి వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణం నుంచి అనధికార బిల్లుతో మహారాష్ట్ర వైపు తరలింపబడుతున్నట్లు గుర్తించారు. జేడీ అగ్రికల్చర్, డీసీపీ మంచిర్యాల, ఏసీపీ జైపూర్ సూచనల మేరకు వ్యవసాయ అధికారికి కేసు అప్పగించారు. ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1983 ప్రకారం డ్రైవర్, దుకాణ యజమాని బాల్నే బాపురెడ్డి పై కేసు నమోదు చేసి, వాహనం, 62 బస్తాలను సీజ్ చేశారు.

**పోలీసుల హెచ్చరిక..**

యూరియా బస్తాలను అక్రమంగా తరలించిన వారు, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, ఫర్టిలైజర్ షాప్ యజమానులు ఇలాంటి చర్యలకు పాల్పడితే లైసెన్స్ రద్దు చేస్తామని పోలీసులు తెలిపారు. అక్రమ రవాణా సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

## మెరుగైన వైద్య సేవలు: జిల్లా కలెక్టర్



**శెనార్తి మీడియా, మంచిర్యాల:**

ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం హాజీపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన వార్డులు, మందుల నిల్వలు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి అందిస్తున్న వైద్య సేవల వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలను ఆధునికరించడంపై దృష్టి సారించిందని కలెక్టర్ వివరించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు.

తరువాత కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణ యించిన మెనూ ప్రకారం విద్యార్థులకు పోష కాహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా వ్యాధుల నివారణపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. తరగతి గదులు, వంటశాల, పరిసరాల పరిశుభ్రత పకడ్బందీగా నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రానున్న 24 గంటలు కీలకం

**రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**శెనార్తి మీడియా, హైదరాబాద్/ మంచిర్యాల :**



రాబోయే మూడు రోజుల వర్ష పరిస్థితుల్లో రానున్న 24 గంటలు అత్యంత కీలకమని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వ హణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో కలిసి వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. వాతా వరణ సూచనల ప్రకారం భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజల రక్షణ కోసం అధికార యం త్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని మంత్రి తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. శిథిల భవనాలలో నివసించే వారిని వెంటనే తరలించాలని, వాగులు, నదులు ఉధృతంగా ప్రవహించే సమయంలో పహారా ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలని, రహదారులు, కల్వ ర్టులు దెబ్బతింటే ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ మార్గాలు కల్పించాలని తెలిపారు. త్రాగునీటి, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాల ని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రతి జిల్లాకు కోటి రూపాయలు కేటా యించామని, ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపా రు. సెలవుల్లో ఉన్న అధికారుల సెలవులు రద్దు చేయాలని, రైల్వే లైన్లు, లో లెవెల్ వంతెనలు, కాజ్‌వేలు వంటి ప్రాంతాలపై ప్రత్యేక పహారా ఏర్పాటు చే యాలని ఆదేశించారు.మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడు తూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజారక్షణ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. భీమిని, కన్నేపల్లి, తాండూర్, బెల్లంపల్లి మండలాల్లో కురిసిన భారీ వర్షాల కార ంగా వాగులు, ఒర్రెలు ప్రమాదకర స్థాయి లో ప్రవహిస్తున్నాయని, 5 కుటుంబాల ను సురక్షిత ప్రాంతాలకు తరలించామని వివరించారు. రైల్వే అండర్‌పాస్ నీటితో నిండిపోవడంతో గేట్లు ఏర్పాటు చేసి రాక పోకలు నిలిపివేశామని, జన్నారం నీటి కుంట గండి పూడ్చివేత జరుగుతోందని తెలిపారు.రాబోయే మూడు రోజులు జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో పనిచే స్తుందని, కంట్రోల్ రూమ్ 24 గంటలు అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపా రు. పంట నష్టానికి రైతులకు నష్టం జరగ కుండా చర్యలు తీసుకుంటున్నామని, 90 మంది సభ్యులతో మూడు ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ఈ సమావేశంలో డీసీపీ ఎ. భాస్క ర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య, మంచిర్యాల తహసీల్దార్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతల స్వీకరణ

**శెనార్తి మీడియా, మంచిర్యాల:**



మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డా. జై కిషన్ ఓజా అదనపు బాధ్యతలు స్వీకరించారు. 31 జూలై 2025న పదవీ విరమణ చేసిన ప్రిన్సిపాల్ ఆచార్య వంగ చక్రపాణి స్థానంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా కమిషనర్ ఏ. శ్రీదేవసేన ఐఏఎస్ ఆదేశాల మేరకు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న డా. జై కిషన్ ఓజాకు ఈ బాధ్యతలు అప్పగించారు. డా. జై కిషన్ ఓజా ఉదయం కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించగా, పదవీ విరమణ చేసిన చక్రపాణి, అధ్యాపక-అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు. సాధారణ విధులతో పాటు అదనపు బాధ్యతలు కూడా నిర్వర్తించనున్నట్లు డా. జై కిషన్ ఓజా తెలిపారు

## 18న సర్దార్ పాపన్న జయంతి

శెనార్తి మీడియా, మంచిర్యాల

జిల్లాలోని నస్పూర్లో గల సలమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఈ నెల 18వ తేదీ ఉదయం 11 గంటలకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం తెలిపారు. అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## శంకరపట్నంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**శెనార్తి మీడియా, శంకరపట్నం:** శంకరపట్నం మండలంలో బీజేపీ మండలాధ్యక్షుడు ఎనుగుల అనీల్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా హర్ ఘర్ తిరంగా అభియాన్-2025 ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, నాయకులు జంగ జైపాల్, దాసారపు నరేందర్, కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్, కనకం సాగర్, బిజిలి సారయ్య, మందాడి జగ్గారెడ్డి, అంతం రాజిరెడ్డి, పెసరి వీరార్జున్, దాసరి సంపత్, నిమ్మశెట్టి సంపత్ రావు, గూళ్ళ రాజు, బొజ్జ సాయి ప్రకాష్, తోట అనీల్, అరవింద్, కొమ్ము సాగర్, కనకం కూమర్, వీరయ్య, పావురాల రమేష్ పాల్గొన్నారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.

## సీఐటీయూసీ నుంచి ఏఐటీయూసీకి 63 మంది కార్మికుల చేరిక



**శెనార్తి మీడియా, శంకరపట్నం:**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని కన్నాపూర్ గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం, పాలేరుల సంఘం కార్యక్రమంలో 63 మంది కార్మికులు సీఐటీయూసీ నుండి ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య జెండా ఆవిష్కరించారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి కృషి చేస్తామని, పాలేరుల కార్మికులకు ప్రభుత్వ బీమా పథకాలు, ఆసుపత్రుల్లో సౌకర్యాలు, లేబర్ ఆఫీస్‌లో సంఘానికి గుర్తింపు రావాలని ప్రయత్నిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమానికి మాజీ సర్పంచ్ కాటం వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ అర్థం కుమార్, మాజీ వైస్ ఎంపీపీ మోతే ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ తాడికొండ సదానందం, నూనె శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రేగుల కుమార్, పిఒసి జిల్లా కోశాధికారి గోదారి లక్ష్మణ్, కన్నాపూర్ బిల్లింగ్ సంఘం అధ్యక్షుడు రెడ్డి సంపత్, ఉపాధ్యక్షుడు నూనె లింగయ్య, కార్యదర్శి జంపాల శ్రీను, పాలేరు సంఘం గ్రామ అధ్యక్షుడు ఆడితం రమేష్, కోశాధికారి రెడ్డి సంపత్, దేవనూరి కొమరయ్య, ఎల్క పెల్లి సమ్మయ్య, తాళ్లపల్లి కుమార్, మెడవని శ్రీనివాస్, రెడ్డి రాజు, మహేందర్, మోతే వెంకటయ్య, నూనె సంపత్ తదితరులు హాజరయ్యారు.

# ఆపరేషన్ సింధూర్ తో సత్తా చాటిన భారతసైన్యం

**శెనార్తి మీడియా, ఆదిలాబాద్:**



ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశం ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా పయనిస్తోందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయానికి గుర్తుగా గ్రామ గ్రామాన పండగ వాతావరణంలో తిరంగా ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.బీజేపీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే జాతీయ జెండాను చేత పట్టుకొని పట్టణ పురవీధుల గుండా ర్యాలీకి నేతృత్వం వహించారు. విద్యార్థులు దేశభక్తి నినాదాలతో ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారు.అంబేద్కర్ చౌక్ వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్ విజయంతో భారత సైన్యం 15 నిమిషాల్లో పాకిస్తాన్‌లోని పలు స్థావరాలను నేలమట్టం చేసి ప్రపంచానికి తమ శక్తిని చాటిందన్నారు. పక్కనున్న ఉగ్ర దేశం మాటలకు, చేష్టలకు తక్షణమే సమాధానం చెప్పగల సైన్యం మనదేనని పేర్కొన్నారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్, లాలా మున్నా, ఆకుల ప్రవీణ్, వేద వ్యాస్, దినేష్ మాటోలియా, ధోని జ్యోతి, ముకుందరావు మహేందర్, కృష్ణ యాదవ్, మురళీధర్ టాకరి, సుభాష్, దయాకర్, గణేష్ ఆదిత్య, రాము తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల లెక్కల్లోనే యూరియా

- రైతులకు మాత్రం ఇబ్బందులే
- సొసైటీలు, గోదాముల వద్ద రైతుల పడిగాపులు
- కోటపల్లిలో చెప్పులు క్యూలో పెట్టిన రైతులు

**శెనార్తి మీడియా, మంచిర్యాల:**

మంచిర్యాల జిల్లాలో యూరియా కొరత రోజురోజుకూ పెరుగుతోంది. పంటల దశను బట్టి ఎరువులు అత్యవసరంగా కావాల్సిన ఈ సమయంలో రైతులు ఉదయం నుంచి లైన్లలో నిలబడి ఇబ్బందులు పడుతున్నారు. అయితే అధికారులు మాత్రం అవసరానికి మించి సరఫరా చేశామని లెక్కలు చూపిస్తున్నారు. ఈ లెక్కలు కాగితాల మీద సరిగా ఉన్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి విరుద్ధంగా ఉంది.

**లెక్కలు ఒకలా... పరిస్థితి మరోలా**

జిల్లా వ్యవసాయ శాఖ వివరాల ప్రకారం ఇప్పటివరకు 19,714 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయింది. ఇందులో 18,553 మెట్రిక్ టన్నులు మండలాలకు పంపించగా, 16,291 మెట్రిక్ టన్నులు విక్రయించబడ్డాయి. ప్రస్తుతం రిటైల్ డీలర్ల వద్ద 2,262 మెట్రిక్ టన్నులు, మార్క్ ఫెడ్ గోదాముల్లో 662.06 మెట్రిక్ టన్నులు, కమిషనర్ రిజర్వ్ పూల్‌లో 499.70 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. సాగు పంటలకు 18,887 మెట్రిక్ టన్నులు అవసరమని, అదనంగా 827.76 మెట్రిక్ టన్నులు తెప్పించామని పేర్కొన్నారు.



అయితే ఈ గణాంకాలు ఉన్నా, గ్రామాల్లో రైతులు అవసరమైన యూరియా అందుకోలేకపోవడం వల్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరఫరా విధానంలో పారదర్శకత లేకపోవడం, నిల్వలు సొసైటీలకా లేక ప్రైవేట్ డీలర్లకా అన్న విషయం స్పష్టంగా తెలియకపోవడం వల్ల సమస్య మరింత పెరుగుతోంది.

**గ్రామాల్లో ఎరువుల కోసం పోటీ**

బుధవారం కోటపల్లి పీఏసీసీఎస్ కార్యాలయానికి 266 యూరియా బ్యాగులు మాత్రమే వచ్చినా, 600కు పైగా టోకెన్లు జారీ చేశారు. దీంతో చివర్లో ఉన్న రైతులకు ఎరువులు అందక నిరాశ నెలకొంది. ఇదే పరిస్థితి చెన్నూర్, భీమిని మండలాల్లో కొనసాగుతోంది. వెంకటాపూర్ గ్రామంలో రైతులు జై భీమ్ పరస్పర సహకార మార్కెటింగ్ సంఘం ఎదుట గంటసేపు ఆందోళన చేపట్టారు. 266 యూరియా బస్తాలు వచ్చినా కనీసం ఒక్క బస్తా కూడా రైతులకు పంపిణీ చేయలేదని మండిపడ్డారు. వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

**అక్రమ రవాణా అడ్డగింత**

ఇక యూరియా కొరత మధ్య అక్రమ రవాణా ఘటనలు కూడా బయటపడుతున్నాయి. చెన్నూర్ నుంచి మహారాష్ట్రకు ఎరువులు తరలిస్తున్న బొలెరో వాహనాన్ని కోటపల్లి పోలీసులు పట్టుకున్నారు. చెన్నూర్లోని లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ దుకాణం నుంచి డీఏపీ 32 బస్తాలు, 20–20 ఎరువు 32 బస్తాలను తరలిస్తుండగా గురువారం ఉదయం జాతీయ రహదారి నెంబర్ 63పై తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ, ఎరువులను పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహారాష్ట్రకు అక్రమ రవాణా అడ్డుకునేందుకు నిఘా మరింత బలపరుస్తామని తెలిపారు.

## గ్రామానికి యూరియా బస్తాల సరఫరా చేయాలని కలెక్టర్‌కు వినతి

**స్పందించిన కలెక్టర్**

- సమస్యను పరిష్కరించాలని జిల్లా వ్యవసాయ అధికారికి ఆదేశం



**శెనర్తి మీడియా బెజ్జంకి:** మండలంలోని గుగ్గిళ్ళ గ్రామ రైతులకు కోహెడ మండలంలోని తంగళ్లపల్లి,వింజపల్లి, శనిగరం గ్రామ శివారుల్లో భూమి ఉన్నందున కోహెడ పెర్టిలైజర్ షాప్ వాళ్ళు, మీ ఆధార్ బెజ్జంకి మండలానికి చెందినదని,అదేవిధంగా బెజ్జంకి మండలానికి చెందిన పెర్టిలైజర్ షాప్ వాళ్ళు మీ భూములు కోహెడ మండలానికి చెందినవని కొర్రీలు పెడుతూ రైతులు యూరియా ఇవ్వడం లేదని కలెక్టర్ హైమవతి కి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు,గ్రామ మాజీ సర్పంచ్ చెప్యాల శ్రీనివాస్ గౌడ్ వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ హైమవతి వెంటనే స్పందించి జిల్లా వ్యవసాయ అధికారి కి ఆదేశించి రైతుల సమస్యను పరిష్కరించాలని సూచించారు. కలెక్టర్ కు శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.



## వార్షిక పాస్ సదుపాయాన్ని వినియోగించుకోండి

**శెనార్తి మీడియా, మంచిర్యాల:**

జాతీయ రహదారుల సంస్థ అందిస్తున్న వార్షిక పాస్ సదుపాయాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం నస్పూర్లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జాతీయ రహదారుల సంస్థ మంచిర్యాల పిఐయు డిప్యూటీ మేనేజర్ (టెక్) హర్షకుమార్ గుప్తా, అధికారులతో కలిసి వార్షిక పాస్ సంబంధిత గోడప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వార్షిక రుసుము 3 వేల రూపాయలతో 200 ఉచిత టోల్ ప్రవేశాల అనుమతి సదుపాయాన్ని జాతీయ రహదారుల సంస్థ విడుదల చేసిందని తెలిపారు. ఈ సదుపాయం దేశవ్యాప్తంగా జాతీయ రహదారులు, ఎక్స్ప్రెస్ హైవేలపై వర్తించనున్నదని, శుక్రవారం నుండి అమల్లోకి రానున్నదని పేర్కొన్నారు. యాక్టివేషన్ తేదీ నుండి ఒక సంవత్సరం కాలంలో 200 ట్రిప్పులు ఉచితంగా ప్రయాణించవచ్చని, ఒక జత ఎంట్రీ–ఎగ్జిట్‌ను ఒక ట్రిప్పుగా లెక్కిస్తారని తెలిపారు. ఈ సదుపాయం వాణిజ్య వాహనాలకు వర్తించదని స్పష్టం చేశారు. వార్షిక పాస్‌ను 'రాజ్మార్గ్ యాత్ర' మొబైల్ అప్లికేషన్ లేదా ఎన్‌హెచ్‌ఏఐ వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చని, ఫాస్ట్‌టాగ్ ధృవీకరణ తర్వాత పాస్ పనిచేస్తుందని చెప్పారు. రుసుము చెల్లించిన రెండు గంటల్లో పాస్ టాగ్ అమల్లోకి వస్తుందని, పాత బాలెన్స్ కొత్త విధానానికి వర్తించదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## గోక స్వరాజ్ రెడ్డి ని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

**శెనార్తి మీడియా, తలమడుగు :**

బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రుయ్యడిగ్రామానికి చెందిన గోక ప్రకాష్ రెడ్డి కుమారుడు గోక స్వరాజ్ రెడ్డి ఇటీవల ఎంబిబిఎస్ పూర్తి చేసిన సందర్భంగా గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు శాలువాలతో సత్కరించారు.. స్వరాజ్ తో పాటు తల్లి దండ్రులను మండల నాయకులు శాలువాలతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## రాహుల్ గాంధీ పోరాటానికి సంఘీభావం

**శెనార్తి మీడియా, ఆదిలాబాద్**

కేంద్ర ప్రభుత్వం చేసిన ఓటు చోరీకి నిరసనగా ఆదిలాబాద్‌లో ఎన్టీఆర్ చౌక్ వద్ద కొవ్వొత్తులతో ఆందోళన చేపట్టారు. రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలో ఆదిలాబాద్ కాంగ్రెస్ కమిటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా మావల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుదురుపాక సురే , కో–ఆప్షన్ సభ్యుడు రహీం ఖాన్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు మరుస్కోల గౌతమ్, సీనియర్ నాయకులు నలిమెల నవీన్ రెడ్డి, చారి, సమూల్ ఖాన్, రేండ్ల రాజన్న, అప్సర్ ఖాన్, గంగన్న, అలీమ్ ఖాన్, మహేందర్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు

## తలమడుగు లో సాయి పల్లకి ఊరేగింపు



**శెనార్తి మీడియా, తలమడుగు :**

మండల కేంద్రంలో గురువారం సాయి దీక్ష పరులు, సాయి బాబా భక్తులు సాయిబాబా పల్లకి ఊరేగింపుని నిర్వహించారు.. వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని పలు వీధుల గుండా సాయి పల్లకి శోభాయాత్ర కొనసాగింది.. మహిళలు మంగళహారతులతో దీక్షాపరులు భజనలు చేస్తూ పల్లకిని ఊరేగించారు... శనివారం అన్నదానం నిర్వహించినట్లు దీక్ష పరులు తెలిపారు.. ఈ శోభాయాత్రలో గ్రామస్తులు, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## నేడు జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం



**శెనార్తి మీడియా, ఆదిలాబాద్ :**

పిఆర్టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశాన్ని ఈనెల 15న నిర్వహించునున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆడే నూర్ సింగ్, నర్రా నవీన్ యాదవ్ తెలిపారు.. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట గల పిఆర్టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం కార్యాలయంలో జిల్లా స్థాయి విస్తృత సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు.. ఈ కార్యవర్గ సమావేశానికి జిల్లాలోని సంఘం బాధ్యులు ప్రతి ఒక్కరూ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు

## బీసీ కమిషన్ చైర్మన్ కు స్వాగతం పలికిన కలెక్టర్

**నిజామాబాద్, ఆగస్టు 14 :**

జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొననున్న రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ ఎస్. నిరంజన్ గురువారం రాత్రి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్ద ఆయనను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఇతర అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. చైర్మన్ కు స్వాగతం పలికిన వారిలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్ తదితరులు ఉన్నారు.

## ఆసుపత్రుల పనితీరును మరింతగా మెరుగుపర్చాలి

నిజామాబాద్, ఆగస్టు 14 : ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు మరింతగా మెరుగుపడాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. వైద్య విధాన పరిషత్ పరిధిలో కొనసాతున్న జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై కలెక్టర్ గురువారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్ష జరిపారు. బోధన్ పట్టణంలోని జిల్లా ఆసుపత్రితో పాటు ఆర్మూర్, భీంగల్, ధర్పల్లి ఏరియా ఆసుపత్రులు, డిచ్పల్లి, వర్ని, మోర్తాడ్, కమ్మర్పల్లి, నవీపేట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో వైద్యులు, సిబ్బంది ఖాళీలు, వాటి భర్తీకి చేపట్టిన చర్యల గురించి జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డీ.సీ.హెచ్.ఎస్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖాళీల భర్తీ కోసం ఉన్నతాధికారులకు పంపిన ప్రతిపాదనలను పరిశీలించారు. రెగ్యులర్, కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఆయా ఆసుపత్రులలో కొనసాగుతున్న సివిల్ సర్జన్ లు, డిప్యూటీ సివిల్ సర్జన్ లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్ ల గురించి, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఇన్ పేషంట్, అవుట్ పేషంట్ సేవలు, శస్త్ర చికిత్సలు, డయాలసిస్ తదితర విభాగాల పనితీరును సమీక్షించారు. రెగ్యులర్ పోస్టుల నియామకం జరిగేంత వరకు తాత్కాలికంగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన వైద్యుల నియామకానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## కరెంట్ షాక్ కేసులో ఇద్దరికి శిక్ష

**శెనార్తి మీడియా, మంచిర్యాల:**

జంతువుల వేట కోసం కరెంట్ షాక్ పెట్టి ఒక వ్యక్తి మరణానికి కారణమైన ఇద్దరు నిందితులకు కోర్టు ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి 20 వేల రూపాయల జరిమానా విధించింది. కన్నెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2021 మార్చి 17న జరిగిన ఈ ఘటనలో దాంపూర్‌కు చెందిన అర్కం రమేష్ (35), తలోడి బాపూ (40)లు అడవి పందుల వేట కోసం మెయిన్ లైన్‌కు బైండింగ్ వైర్ కనెక్ట్ చేసి కరెంట్ ప్రవేశపెట్టారు. ఆ సమయంలో కట్టలు తీసుకెళ్తున్న మేకల శంకర్ (40) ఆ వైర్‌కు తగిలి మృతిచెందాడు. శంకర్ భార్య మేకల లక్ష్మీ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ హెచ్ ఓ రహీమ్ కేసు నమోదు చేయగా, తాండూరు సీఐ కె.బాబు రావు దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. మంచిర్యాల జిల్లా అదనపు సెషన్స్ న్యాయమూర్తి లాల్‌సింగ్ శ్రీనివాస నాయక్ ఇరువురి వాదనలు విని, నిందితులపై నేరం రుజువైనందున వారికి మూడు సంవత్సరాలు ప్రమాదానికి కారణమైనందుకు, రెండేళ్లు దొంగ కరెంట్ పెట్టినందుకు శిక్షతో పాటు జరిమానా విధించారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్.రాజ్‌కుమార్ సాక్ష్యాలు సమర్పించి తీర్పు వెలువడటంలో కీలకపాత్ర పోషించారు. కేసు పరిష్కారంలో డీసీపీ ఎ.భాస్కర్, ఏసీపీ ఏ.రవి కుమార్ పర్యవేక్షణలో తాండూరు సీఐ ఎన్.దేవయ్య, కన్నెపల్లి ఎస్ఐ కె.భాస్కర్ రావు, కోర్టు సిబ్బంది సహకరించారు. రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రాసిక్యూషన్ బృందాన్ని అభినందించారు.

## గిరిజన గురుకుల కళాశాల సందర్శించిన ఎన్సిసి కమాండింగ్ ఆఫీసర్



శెనార్తి మీడియా, ఆదిలాబాద్: ఆదిలాబాద్లోని గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (బోథ్) ను ఎన్సిసి కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ విపి సింగ్ గురువారం సందర్శించారు. కళాశాల ఎన్సిసి యూనిట్ రికార్డులను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. దేశ ఐక్యత, క్రమశిక్షణతో సైనిక శిక్షణ పొందాలని, సామాజిక బాధ్యతను పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివ కృష్ణ, ఎన్సిసి లెఫ్టినెంట్ లక్ష్మణ్ పుట్ట పాల్గొన్నారు.